**పత్రికా ప్రకటన** **తేది.09.08.2017.**

**మోటార్ సైకిల్ టూల్ బాక్స్‌లోని నగదును దొంగిలించిన నిందితుని అరెస్టు**

**అతని వద్దనుంది చోరీ సొత్తు రూ.10 వేల నగదు స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.09.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, కాళేశ్వరరావు మార్కెట్, సిటీ బస్‌స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో కర్నూలు జిల్లా, వనపర్తి మండలం, కొత్తకోట గ్రామానికి చెందిన సుద్దాల రవికుమర్ (25 సం॥) గత 13 సంవత్సరాలక్రితం ఇంటి నుండి పారిపోయి వచ్చి ప్రస్తుతం విజయవాడలో ఉంటూ కాఫీ హోటల్‌లో కూలిపనులు చేస్తూ రాత్రి సమయంలో బీసెంట్ రోడ్డులో గల లక్ష్మీలాడ్జినందు మడతమంచాలు అద్దెకు తీసుకొని కాలము గడుపుతున్నాడు, తనకున్నటువంటి వ్యసనాలు తీర్చుకొనుటకు డబ్బులు చాలక తేలికగా డబ్బులు సంపాదించాలని, ఏదైనా దొంగతనం చేసి దానిద్వారా వచ్చే డబ్బులతో జల్సా చేయాలని నిర్ణయించుకుని నెలరోజుల క్రితం మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి, ఇంధిరా గాంధి మున్సిఫల్ స్టేడియం ముందు ఉదయం 06.30గంటల సమయంలో పార్క్ చేసిన మోటారు బైక్ యొక్క టూల్ బాక్సును బలవంతంగా ఇరగకొట్టి దానిలోని ఉన్న రూ.14,750/-లు నగదును దొగిలించినట్టు వెల్లడి కావడంతొ సిసిఎస్ పోలీస్‌వారు అతని వద్ద నుండి రూ. 10,000/-ల నగరు స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడంజరిగింది.

-- xx --